# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 02 | సంచిక: 67 | పేజీలు: 4 | వెల: 4/- | ఆదివారం ● 29, సెప్టెంబర్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

## జెఎన్‌టీయూకు ఓపెన్ వర్సిటీ భూమి ఇవ్వరాదు

### సీఎం రేవంత్‌కు విద్యావంతుల లేఖ

**హైదరాబాద్, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన భూమిని జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి కేటాయించడం సరికాదంటూ ..సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ విద్యావేత్తలు బహిరంగ లేఖ పంపారు. లేఖ రాసిన వారిలో ఎమ్మెల్సీ కోదండరామ్, హరగోపాల్, ఘంటా చక్రపాణి, దొంతి నరసింహారెడ్డి ఉన్నారు. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన భూమిని జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నామమాత్రం ఫీజుతో విద్య అందిస్తున్న ఏకైక వర్సిటీ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం అని చెప్పారు. దీన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని పేర్కొన్నారు. దీనికి కేటాయించిన భూమిని మరో వర్సిటీకి కేటాయించవద్దని అన్నారు.





# పేదలకు న్యాయం దక్కేలా చూడండి

- న్యాయవ్యవస్థలోనూ కృత్రిమ మేధ అమలు
- నల్సార్ విద్యార్థులకు డిగ్రీలు, బంగారు పతకాలు ప్రదానం
- నల్సార్ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

**హైదరాబాద్, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. కృత్రిమ మేధ పేదలకు అందుబాటులోకి రావాలని, వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయం పొందలేక పోతున్నారని.. మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, స్నాతకోత్సవ ప్రసంగంలో చట్టంలోని వివిధ రంగాలలో నల్సార్ కృషిని ప్రశంసించారు. ప్రధానం గా నల్సార్ జంతు సంరక్షణ చటాల గురించి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ఒరిస్సా ప్రభుత్వంలో తాము మత్స్యశాఖ, జంతు వనరుల అభివృద్ధి మంత్రిగా ఆమె గతంలో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, జంతువుల రక్షణ, సంక్షేమం గురించి ప్రజలను చైతన్యం చేయడంలో ఈ జంతు సంరక్షణ చట్టాల అవగహన అత్యవసరం అని అన్నారు . భారతదేశంలోని ప్రాచీన భారత పరిపాలన, న్యాయ సంప్రదాయాలను గురించి మాట్లాడారు. కౌటిల్యుని అర్థశాస్త్రములో , ప్రాచీన భారత్ దేశంలో చట్టపరమైన పరిపాలనా వివరణ ఉన్నది అని తెలిపారు . దక్కన్ ప్రాంతంలో రచించబడిన అపస్తంభధర్మసూత్రాలను ఆమె ప్రస్తావించింది. దేశం ఉన్నత న్యాయ సంప్రదాయాన్ని పట్టభద్రులు గుర్తుంచుకోవాలని ఆమె ఉద్బోధించారు.

మిగతా.. 2లో

# హైడ్రా అంటే భద్రత..భరోసా



- హైడ్రాను బూచిగా చూపి తప్పుడు ప్రచారం
- ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే
- హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు
- కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ

**హైదరాబాద్, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఇళ్లు, విల్లాలు కట్టుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఉండాలంటే చెరువులను రక్షించుకోవాల్సి ఉందన్నారు. ఎండి దానకిశోర్‌తో కలసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అక్రమకట్టడాలను మాత్రమే కూల్చివేశాం. అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూములు

మిగతా.. 2లో

## వక్రబుద్ధిని వీడని పాక్ ప్రధాని

- ఐక్యరాజ్య సమితిలో కాశ్మీర్ ప్రస్తావన
- 370 ఆర్టికల్‌పైనా ప్రేలాపనలు
- గట్టిగా తిప్పికొట్టిన భారత్ ప్రతినిధి భవిక మంగళానందన్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** భారత్ చేతిలో ఎన్నిసార్లు భంగపడినా.. దాయాది దేశం పాకిస్థాన్ మాత్రం తన వక్రబుద్ధిని మార్చుకోవడం లేదు. ఐక్యరాజ్య సమితివేదికగా భారత్‌పై పాకిస్థాన్ మరోసారి అక్కసు వెళ్లగక్కగా.. మన దౌత్యవేత్త భవిక మంగళానందన్ గట్టిగా తిప్పికొట్టారు.

మిగతా.. 2లో





## అన్ని సేవలు కలిపి ఒకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు

- రేషన్ కార్డు వివరాల ఆధారంగా రూపకల్పన
- మహిళల పేరుతో జారీకి సిఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డుల స్థానంలో అన్ని సేవలనూ కలిపి ఒకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై సిఎం రేవంత్ సమీక్షించి పథకాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ, విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసే ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలు న్నింటినీ కార్డు వెనుక పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ డేటా ఆధారంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం కుటుంబాలను నిర్ధారిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 3వ తేదీ నుండి పైలెట్ ప్రాజెక్ట్‌గా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ కార్డులోనే రేషన్, ఆరోగ్య, ఇతర పథకాలకు సంబంధించి లబ్దిదారుల వివరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కమిషన్‌కు తప్పడు సమాచారం ఇస్తారా..?

- ఈఎన్సీ వెంకటేశ్వర్లు తీరుపై జస్టిస్ పీసీ ఘోష్ ఆగ్రహం



**హైదరాబాద్, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** మాజీ ఈఎన్సీ నల్లా వెంకటేశ్వర్లుపై జస్టిస్ పీసీ ఘోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీకెంట్ ఫైల్స్‌పై వెంకటేశ్వర్లు చెప్పిన సమాధానంపై మండిపడ్డారు. తన వద్ద ప్లాన్స్, డిజైన్స్ ఉన్నాయని... కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా?అని జస్టిస్ ఘోష్ ప్రశ్నించారు. గతంలో కాళేశ్వరం ఈఎన్సీగా పని చేసిన వెంకటేశ్వర్లు శనివారం కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. వివిధ అంశాలకు సంబంధించి ఆయను కమిషన్ ప్రశ్నించింది. ప్రత్యేకంగా మేడిగడ్డ ఆనకట్టకు సీకెంట్ ఫైల్స్ వినియోగించమని ఎవరు సూచించారని కమిషన్ ఛైర్మన్ ప్రశ్నించగా.. సీడీవో సీఈ సూచనల మేరకు ఇలా చేశానని

మిగతా.. 2లో

## మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం

- మూసీ సుందరీకరణతో మారనున్న భాగ్యనగరం
- వర్షాకాలంలో వరదలు రాకుండా విస్తరణ
- ఇప్పటికే ప్రణాళికలు రూపొందించిన ప్రభుత్వం
- కార్పోరేషన్ ఎండి దానకిశోర్ వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్ తెలిపారు. మూసీ సుందరకీరణ అవసరమని, హైదరాబాద్ అభివృద్ధిలో

మిగతా.. 2లో

## మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

- పేదల కన్నీళ్లపై అభివృద్ధి ఎలా సాధ్యం: మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** మూసీలో గోదావరి నీళ్లు పారిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. పేద, మధ్య తరగతి ప్రజల కన్నీళ్లు పారిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలని, వారి గోసలు కాదని చెప్పారు. పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటని ప్రశ్నించారు. మీ సోదరుడికి నోటీసులు ఇచ్చి, పేదల ఇంటికి బుల్డోజర్లు పంపుతారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో కలిసి హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో హైడ్రా బాధితులతో హరీశ్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

మిగతా.. 2లో

## కాంగ్రెస్‌లో బిసిలకు పెద్దపీట

- త్వరలోనే కార్యవర్గం కూర్పుపై చర్చిస్తా
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** భవిష్యత్‌లో బీసీలకే ఎక్కువ సీట్లు ఇస్తామని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. గాంధీభవన్‌లో మీడియా ప్రతినిధులతో మహేష్ కుమార్ గౌడ్ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే టీపీసీసీ కార్యకర్గ విస్తరణ చేపడతామని.. డీసీసీ బాధ్యతలు ఎమ్మెల్యేలకు ఇవ్వాలనే ప్రతిపాదన ఉందని వెల్లడించారు. పీసీసీ కార్యకర్గ విస్తరణపై త్వరలోనే ఏఐసీసీ పెద్దలను కలుస్తామని పేర్కొన్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికలతో స్థానిక కాంగ్రెస్ నేతలు ఇబ్బంది పడుతున్నది వాస్తవమేనని.. కొత్త పాత నేతల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తు న్నామని చెప్పారు. మల్లన్న సాగర్

మిగతా.. 2లో




వర్చువల్ విధానంలో మేనేజ్‌లో శిక్షణ, హాస్టల్ భవనాలకు శంకుస్థాపన చేస్తున్న కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్




శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి డాక్టర్ దేవేశ్ చదుర్వేది, మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ యోగితా రాణాలు

# మేనేజ్‌లో రూ.54 కోట్లతో శిక్షణ, హాస్టల్ భవనాల నిర్మాణం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్ టెన్షన్ మేనేజ్మెంట్ (మేనేజ్ )లో రూ. 54 కోట్లతో నూతనంగా నిర్మించనున్న శిక్షణ, హాస్టల్ భవనాలకు శనివారం సాయంత్రం కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయం భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నుముఖ అన్నారు. రైతులకు ఆదాయాన్ని పెంచడంలో, ఆహార భద్రతను పెంపొందించేందుకు ఆత్మ నిర్భర్ వ్యవసాయం కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందజేస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అందుకు పూర్తి సానుకూలతగా ఉన్నారన్నారు. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి, అధునాతన ప్రణాళికలతో వ్యవసాయానికి సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పరిష్కరించే పరిశోధన, విస్తరణ, శిక్షణ అవసరమని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. వ్యవసాయ నిపుణులు, రైతులకు సమర్థవంతంగా శిక్షణ ఇవ్వడానికి సాంప్రదాయ, ఆధునిక విధానాలను కలిపి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి డాక్టర్ దేవేష్ చతుర్వేది, మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ యోగితా రాణా, మేనేజ్ వ్యవసాయ విస్తరణ విభాగం డైరెక్టర్ డాక్టర్ శరవణన్ రాజ్‌లు పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు లక్ష్యం చేరుకోవాలి



- స్థానిక సమస్యలపైనా పోరాడుతుండాలి
- పార్టీ శ్రేణులకు బిజెపి అధ్యక్షుడు నడ్డా సూచన
- ముఖ్య నేతలతో సభ్యత్వంపై హైదరాబాద్‌లో సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** 15 రోజుల్లో నిర్దేశించుకున్న సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

మిగతా.. 2లో

## కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

సమాధానమిచ్చారు. దీనిపై కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కమిషన్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని జస్టిస్ ఘోష్ వ్యాఖ్యానించారు. అయితే, తన సమాధానాన్ని సరిచూసుకునే అవకాశం ఇవ్వాలని వెంకటేశ్వర్లు కోరగా.. దీనికి అంగీకరించబోనని తేల్చి చెప్పారు. తగిన దస్త్రాలు సమర్పిస్తే సవరించుకునే అవకాశం ఇస్తామని అన్నారు. తనకు ఆంగ్లంపై పూర్తిగా పట్టు లేదని వెంకటేశ్వర్లు తెలపగా.. ఆంగ్లంపై పట్టు లేకుండానే కాళేశ్వరం సీఈగా ఎలా పని చేశారని కమిషన్ అసహనం వ్యక్తం చేసింది.

## వక్రబుద్ధిని వీడని పాక్ ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

పాక్ ప్రధాని షెహబాజ్ కశ్మీర్ అంశాన్ని లేవనెత్తి, ఆర్టికల్ 370 రద్దుపై మాట్లాడుతూ.. ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గురించి మాట్లాడటమేంటో అని గట్టిగా కౌంటర్ ఇచ్చారు. ఈ ప్రపంచ వేదిక దురదృష్టవశాత్తూ అవాస్తవాలను వినాల్సి వచ్చింది. పాకిస్థాన్ ప్రధాని భారతదేశం గురించి ప్రస్తావించడంపై నేను మాట్లాడుతున్నాను. పాక్ సుదీర్ఘకాలంగా సీమాంతర ఉగ్రవాదాన్ని పొరుగు దేశాలపై ఆయుధంగా ఉపయోగిస్తోందని అందరికీ తెలుసు. అలాంటి దేశం హింస గురించి మాట్లాడటం వంచనే అవుతుంది.ఎన్నికల్లో రిగ్గింగ్ చేసే దేశం..ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతోంది. వాస్తవమేంటంటే.. ఆ దేశం మా భూభాగాన్ని కోరుకుంటోంది. జమ్మూకశ్మీర్‌లో ఎన్నికలకు అవాంతరం కలిగించేందుకు నిరంతరం ఉగ్రవాదాన్ని ఉపయోగిస్తోంది. మిలిటరీ సాయంతో నడుస్తూ, ఉగ్రవాదం విషయంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుపొందిన పాక్.. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గురించి మాట్లాడటమా అని భవిక తీవ్రంగా స్పందించారు. ఐరాస జనరల్ అసెంబ్లీ 79వ సెషన్‌లో సాధారణ చర్చ సందర్భంగా ఊహించినట్లుగానే ప్రధాని షహబాజ్ షరీఫ్ జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తడంతో పాటు ఆర్టికల్ 370 గురించి మాట్లాడటం గమనార్హం. దాదాపు 20 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో తమ దేశంలోని సమస్యలను వదిలేసిన షరీఫ్.. కేవలం కశ్మీర్ గురించే సుదీర్ఘంగా మాట్లాడారు. పాలస్తీనా ప్రజల మాదిరిగానే జమ్మూకశ్మీర్ ప్రజలు కూడా స్వేచ్ఛ, నిర్ణయాధికారం కోసం పోరాడుతున్నట్లు వ్యాఖ్యానించారు. ఆర్టికల్ 370 రద్దును ప్రస్తావిస్తూ.. శాంతిస్థాపన కోసం 2019 ఆగస్టులో భారత్ ఏకపక్షంగా, చట్టవిరుద్ధంగా చేపట్టిన చర్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. ఐరాస భద్రతా తీర్మానాలకు అనుగుణంగా కశ్మీర్ సమస్యపై శాంతియుత పరిష్కారం కోసం చర్చలు జరపాలన్నారు. ప్రపంచ వేదికలపై జమ్మూకశ్మీర్ అంశాన్ని ప్రస్తావించి భంగపాటుకు గురికావడం పాకిస్థాన్‌కు కొత్తేమీ కాదు. గతంలోను పలుమార్లు ఆయా ఫోరమ్‌లలో చర్చిస్తున్న అంశాలు, వాటి ప్రాముఖ్యతతో సంబంధం లేకుండా భారత్‌పై విషం చిమ్మడమే పనిగా పెట్టుకున్న సందర్భాలు అనేకం. మరోవైపు, జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌లు భారత్‌లో అంతర్భాగమని, విడదీయరాని భాగమంటూ భారత్ ఎప్పటికప్పుడు స్పష్టం చేస్తూ వస్తోంది. కశ్మీర్ సమస్యను లేవనెత్తడం, భారత్‌పై విషం చిమ్మడం మానుకొని తమ దేశంలోని అంతర్గత సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టాలని భారత్ చెబుతున్నా పాకిస్థాన్ వైఖరిలో మార్పు కనబడటం లేదు.

## కాంగ్రెస్‌లో బిసిలకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

బాధితులకు న్యాయం చేయాలన్న బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు మల్లన్న సాగర్ బాధితుల కన్నీళ్లు హరీష్ రావుకు కనిపించలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్ నిర్వాసితులను పరామర్శించేందుకు మేము వెళ్తే మమ్మల్ని పోలీసులు అరెస్ట్ చేయలేదా అని నిలదీశారు. మల్లన్న సాగర్ బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా న్యాయం చేస్తోందన్నారు. హైడ్రా, మూసీ అభివృద్ధితో సామాన్యులకు కొంత ఇబ్బందైనా.. హైదరాబాద్ మొత్తానికి లాభం జరుగుతుందని స్పష్టం చేశారు.

## బిజెపి సభ్యత్వ నమోదు లక్ష్యం చేరుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి నడ్డా ముఖ్యఅథిగా హాజరయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదుపై దేశ వ్యాప్తంగా పర్యటిస్తున్న ఆయన.. శనివారం పాట్నా నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట చేరుకున్నారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు రాష్ట్ర పదాధికారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదుపై ఆరా తీశారు. తెలంగాణలో 50లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పెట్టుకోగా.. లక్ష్యానికి మించి చేయాలని దిశానిర్దేశం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి 77 లక్షల ఓట్లు, 8 ఎంపీ సీట్లు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. 77లక్షల ఓట్లు వచ్చినప్పుడు 50 లక్షల సభ్యత్వం అంత కష్టమేమీ కాదని.. అన్ని వర్గాలను కలిసి సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదుతో పాటు స్థానిక సమస్యలపై పోరాటం చేయాలని దిశా నిర్దేశర చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం తీసుకోవాల్సిన అంశాలపై జేపీ నడ్డా ఆరా తీసినట్టు సమాచారం. అలాగే ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని నడ్డా సూచించారు. పార్టీ లైన్ దాటకుండా ఎప్పటికప్పుడు.. అధిష్ఠానం నిర్ణయానికి అనుగుణంగా పనిచేయాలని నడ్డా హితవు పలికారు. పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలకు అవకాశం లేదని నడ్డా



హెచ్చరించారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నేతలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని జేపీ నడ్డా ఆదేశించారు. అత్యధిక సభ్యత్వ నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని నడ్డా స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం అంశాలపై ఆరా తీశారు. ఈ సమావేశానికి రాష్ట్ర సభ్యత్వ ఇన్‌చార్జి అరవింద్ మీనన్, సంస్థగత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, బండి సంజయ్, లక్ష్మణ్, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాజరయ్యారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జేపీ నడ్డాపై ఎంపీ ఈటల రాజేందర్ అసహనం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదులో టైం గడువు విధించడం సరికాదని ఈటల రాజేందర్ అన్నారు పార్టీ అధిష్ఠానం ఇచ్చిన టార్గెట్ పూర్తి చేస్తామని ఈటల రాజేందర్ తెలిపారు.

## డబుల్ ఇళ్ల కోసం సొంతంగా రెండెకరాలు ఇచ్చా:ఎర్రబెల్లి

జనగామ,సెప్టెంబర్28(నమస్తే ఉదయం):

డబుల్ బెడ్ రూం ఇళ్లకోసం ప్రభుత్వ స్థలం లేకపోతే పాలకుర్తి నియోజకవర్గంలో రెండెకరాలు నాస్వంత ఖర్చులతో భూమి కొనుగోలు చేసి కట్టించానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆయన జనగామలో మీడియాతో మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇళ్లు లేని గ్రామాలు చాలా ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ ఇండ్లు కట్టించింది నేనే అని ఆయన వ్యాఖ్యానించారు. పేదలకు ఇండ్ల పట్టా సర్టిఫికేట్ ఇచ్చిన కూడా కాంగ్రెస్ వాళ్లు పేదలను ఇండ్లలో నుండి అన్యాయంగా బయటికి పంపిస్తున్నారని, వారికి అధికారికంగా ఇల్లు ఇవ్వడం జరిగింది,ఖాళీ చేయించడం పద్ధతి కాదన్నారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ప్రజా ప్రతినిధులను,అధికారులను అందరినీ రిక్వెస్ట్ చేస్తున్న వాళ్ళను ఖాళీ చేయించకండని, పార్టీలకు అతీతంగా ఇల్లు కట్టించామని, అందులో ఉన్నవాల్లందరూ పేదవారన్నారు ఎర్రబెల్లి దయాకర్ రావు. కలెక్టర్ ను కూడా రిక్వెస్ట్ చేశానని, పాలకుర్తి నియోజక వర్గంలో అన్ని అభివృద్ధి పనులు ఆగిపోయాయి,వాటిని పూర్తి చేయండన్నారు ఎర్రబెల్లి దయాకర్ రావు. ఉన్నవాటిని ధ్వంసం చేయకండన్నారు.

# మూసీలో పారుతున్న పేదల కన్నీళ్లు

(మొదటి పేజీ తరువాయి)

పేదల ఇండ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఇస్తామంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం బాధితుల వద్దకు వస్తుందన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలను ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. సీఎం రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో పాలన చేస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న అంశంపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రజలు రోగాలబారిన పడుతున్నప్పుడు వాటిపై దృష్టి పెట్టే ఆలోచన ముఖ్యమంత్రి చేయలేదని విమర్శించారు. హైదరాబాద్ ఖ్యాతిని సీఎం రేవంత్ దెబ్బ తీస్తున్నారని చెప్పారు. అఖిలపక్ష సమావేశం నిర్వహించిన తర్వాతే మూసీపై ముందుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. కూకటపల్లిలో హైడ్రా బాధితురాలు బుచ్చమ్మది ఆత్మహత్య కాదని, అది రేవంత్ రెడ్డి చేసిన హత్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు బిడ్డలకు ఇల్లు కట్టించి పెండ్లిళ్లు చేసిందని, ఆ ఇల్లు కూలగొడితే తన బిడ్డల భవిష్యత్తు ఏం అవుతుందని బాధతో ఆత్మహత్య చేసుకుందని వాపోయారు. మొన్న కూడా ఒక ఆమె ఇల్లు కూలకొట్టే సరికి గుండె పోటుతో చని పోయిందన్నారు. ఇవ్వన్నీ రేవంత్ రెడ్డి పిచ్చి నిర్ణయాల వల్లే జరుగుతున్నాయన్నారు. రాహుల్ గాంధీ హర్యానా ఎన్నికల ప్రచారంలో బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ప్రచారం చేస్తున్నాడని, మరి తెలంగాణలో ఏం జరుగుతున్నదని ప్రశ్నించారు. నేడు తెలంగాణలో కూడా బుల్డోజర్ రాజ్యం నడుస్తుందన్నారు. ముందు తెలంగాణకు వచ్చి బుల్డోజర్లు ఆపి ఆ తరువాత బుల్డోజర్ రాజ్ నహి చలేగా అంటూ ఇక్కడ ప్రచారం చేయాలన్నారు.హైడ్రా బాధితులంతా తమ కుటుంబ సభ్యులని, మీకోసం తెలంగాణ భవన్ తలుపులు ఎప్పుడు తెరిచే వుంటాయన్నారు. ఎప్పుడైనా రావచ్చని, తాము మీ వెంటే ఉంటామని భరోసానిచ్చారు. బాధితులకు రక్షణ కవచంలా ఉంటామని



చెప్పారు. లీగల్ సెల్ బాధితులకు అండగా ఉంటుందని చెప్పారు. హైదరాబాద్ మహానగరంలో చెరువులు,నాలాలను ఆక్రమించి నిర్మించిన నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. నగరవ్యాప్తంగా వేలాది ఇళ్లను ఇప్పటికే నేలమట్టం చేసింది. దీంతో లక్షలాది మంది బాధితులుగా మారారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలను కలిసి.. తమ గోడు చెప్పుకునేందుకు వారంతా శనివారం ఉదయం ఆ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు హరీశ్‌రావుతోపాటు సబితా ఇంద్రారెడ్డికి వారు.. తమ గోడు వినిపించారు. ఈ సందర్భంగా వారి ఆవేదన విన్న హరీశ్‌రావు కాస్తా ఎమోషనల్ అయ్యారు. బీఆర్ఎస లీగల్ సెల్ మీకు అండగా నిలుస్తుందని ఈ సందర్భంగా బాధితులకు వారు హామీ ఇచ్చారు. మరోవైపు అక్రమ నిర్మాణాల కూల్చివేతలతో బాధితులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. హైడ్రా తమ ఇళ్లను సైతం కూల్చివేస్తారనే భయంతో కూకట్‌పల్లిలోని నల్ల చెరువుకు చెందిన బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. తమ ఇళ్లను హైడ్రా కూల్చివేస్తుందని భయంతో సదరు మహిళ బలవన్మరణానికి పాల్పడింది. గతవారం నల్ల చెరువులో నిర్మాణాలను హైడ్రా కూల్చివేసిన సంగతి తెలిసిందే. స్థానికంగా 20 ఇళ్లకు ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. దీంతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుంది. ఇక ఈ ఘటనపై హైడ్రా చీఫ్ ఎవి రంగనాథ్ స్పందించారు. బుచ్చమ్మ మరణానికి హైడ్రాకు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం ఇచ్చారు. రాష్ట్రంలో చెరువులు, నాలాలు ఆక్రమించి అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను గుర్తించి కూల్చివేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగా హైడ్రాను ఏర్పాటు చేసింది. దీనికి అధిపతిగా సీనియర్ ఐపీఎస్ అధికారి ఎ.వి.రంగనాథ్‌ను ప్రభుత్వం నియమించింది. దీంతో నగరంతోపాటు నగర శివారు ప్రాంతంలోని అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపింది. దీంతో వేలాది ఇళ్లను కూల్చివేశారు. ఆ సమయంలో హైడ్రా అధికారులను స్థానికులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయినా వీటిని ఏ మాత్రం లక్ష్య పెట్టకుండా హైడ్రా తన పని తాను చేసుకు పోతుంది. దీంతో బాధితులంతా బీఆర్ఎస్ భవన్‌కు క్యూ కడుతున్నారు. అందులో భాగంగా ఈ రోజు కేటీఆర్, హరీశ్‌రావులను కలిసేందుకు వారంతా బీఆర్ఎస్ భవన్‌కు చేరుకున్నారు.

# మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం..

(మొదటి పేజీ తరువాయి)

అది ఓ భాగమని అన్నారు. దీనికి అందరూ సహకరించాలని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, నిర్వాసితుల తరలింపు, బాధితుల ఆందోళన తదితర అంశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.గతంలో మూసీకి వరదలు భారీగా వచ్చేవి, అప్పట్లోనూ నిర్వాసితులను తరలించారు. గతంలో మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పలు సూచనలు చేశారు. ఇటీవల ఖైరతాబాద్‌లో 20 నిమిషాల్లో 9 సె.మీ కుపైగా వర్షపాతం నమోదైంది. చిన్న వర్షాలకే హైదరాబాద్ ముంపునకు గురవుతోంది. నగరంలో ప్రస్తుతం కోటి జనాభా ఉంది. మూసీ పరివాహక ప్రాంతం మురికికూపంలా మారింది.. దాన్ని మార్చాలి. మూసీకి వరదలు వస్తే ఇబ్బందులు పడేది ప్రజలే. కుచించుకుపోయిన మూసీని విస్తరించడమే మా లక్ష్యం. మూసీ సుందరీకరణ ద్వారా ఉద్యోగ అవకాశాలు వస్తాయి. మూసీ పరిధిలోని ఎమ్మెల్యేలను తీసుకొని క్షేత్ర పర్యటనకు వెళ్తాం. 2030 కల్లా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ 250 బిలియన్ డాలర్లకు చేరుతుంది. మూసీలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం.

2026 జూన్ లోపు మూసీ నదిలో మంచినీరు ప్రవహించాలని సీఎం ఆదేశించారు. నదిలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు రూ.3,800 కోట్లు వ్యయం చేస్తున్నాం. మూసీ రివర్‌ఫ్రంట్ పక్కనే పార్కులు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. 55 కి.మీ పొడవైన ఈస్ట్, వెస్ట్ కారిడార్లు నిర్మిస్తాం. దీంతో నగరంలో ట్రాఫిక్ తగ్గుతుంది. 3 నెలల క్రితం మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ అధికారులు 55 కి.మీ మేర డ్రోన్ సర్వే చేసి దాదాపు 10,600 ఇళ్లు, నిర్మాణాలు.. బఫర్ జోన్, రివర్‌బెడ్‌లో ఉన్నాయని గుర్తించారు. ఏదో ఒక రోజు వారిని ఖాళీ చేయించాల్సిందే. నిర్వాసితుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశాం. డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తాం. ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల నుంచి 30లక్షల విలువ చేసే ఇళ్లు ఇస్తున్నాం. నిర్వాసితుల్ని ఎవరినీ బలవంతంగా తరలించలేదు. వారితో సామరస్యంగా మాట్లాడే డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లకు తరలిస్తున్నాం. హైడ్రా అధికారులు చట్టానికి లోబడే పనిచేస్తున్నారు. మూసీ ఆధునికీకరణకు ప్రజలందరూ సహకరించాలని దాన కిషోర్ విజ్ఞప్తి చేశారు. అప్పట్లో మూసీకి భారీ వరదలు వచ్చాయని, గతంలో వరదలతో ప్రాణ నష్టం జరిగిందని తెలిపారు. గతంలోనూ నిర్వాసితులను తరలించారని గుర్తుచేశారు. మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సూచనలు చేశారని చెప్పారు. హైదరాబాద్ లో ప్రస్తుతం కోటి జనాభా ఉందని, హైదరాబాద్‌కు వరదల ముంపును తగ్గించేందుకే మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు దానకిషోర్ స్పష్టం చేశారు. మూసీకి వరద పోటెత్తితే ఇబ్బంది పడేది స్థానికంగా ఉండే జనాలేనని చెప్పారు. ప్రముఖ కట్టడాలను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టామని, నగరంలో వచ్చే మురికినంతా క్లీన్ చేసే ప్రక్రియ మొదలుపెట్టామని పేర్కొన్నారు. మూసీలో మంచినీరు ప్రవహిస్తే వ్యవసాయం మరింత పెరుగుతుందని, 2026 నాటికి మూసీలో మంచినీరు ప్రవహించేలా చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తామని దానకిషోర్ చెప్పారు.

# హైడ్రా అంటే భద్రత..భరోసా

(మొదటి పేజీ తరువాయి)

పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారు. ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులెవరూ లేరు. వీడియోకూడా రికార్డు చేశాం. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను ఎక్కడా కూల్చలేదని వివరించారు. ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయడంలేదు. సరైన సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలు కూల్చివేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజలు చెరువులు ఆక్రమించరు. అక్రమ కట్టడాల వెనుక పెద్దవాళ్లు ఉన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే ముఖ్యమంత్రి హైడ్రాను తీసుకొచ్చారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం. ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు చెరువులు నాలాలను కాపాడుకోలేం. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతారనే వాటిపై చర్యలుతీసుకోలేదు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. హైడ్రాను బూచిగా చూపించి ప్రజలను భయపెడితే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుంది. చెరువులు, ప్రభుత్వ భూములను ఎవరూ కాపాడలేరు. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదని రంగనాథ్ వివరించారు. చెరువులు, నాలాలు కాపాడడమే హైడ్రా లక్ష్యమని వెల్లడించారు. ఆర్టికల్ 21 ప్రకారం.. పరిశుభ్రమైన వాతావరణం రైట్ టూ లైఫ్ ఉద్దేశమన్నారు. హైడ్రా డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎసెట్ ప్రొటెక్ట్ ఉద్దేశ్యం.. వాటి పరిరక్షణ మా బాధ్యత అని పేర్కొన్నారు. నదులు, చెరువులు, నాలాలు ప్రజల ఆస్తులేనన్నారు. సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆయన తెలిపారు. కొందరు బలవంతులు అక్రమ కట్టడాల వెనుక ఉన్నారన్నారు. అనధికార ఆస్తులను కూల్చివేశామన్న ఆయన.. ఇప్పటి వరకు 21, 22 ప్రాంతాల్లో కూల్చివేతలు చేశామన్నారు. కొంతమంది దుండిగల్, అమీన్‌పూర్ ప్రాంతంలో నకిలీ పర్మిషన్లు ఇచ్చారు. అలా పర్మిషన్లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేశామని.. పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేశామన్నారు. కొంతమంది ఆస్తులు కొనుగోలు చేసే ముందు సరైన విచారణ చేయకుండా కొనుగోలు చేస్తున్నారని.. పంచాయతీ పర్మిషన్లు క్యాన్సిల్ చేసిన తర్వాత కూడా కొందరు నిర్మాణాలు చేపట్టారన్నారు. తప్పులు చేసిన బిల్డర్లపై క్రిమినల్ కేసులు పెడుతున్నామన్నారు. సున్నం చెరువులో వెంకటేష్ అనే వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకున్న వ్యక్తి ట్యాంకర్ల బిజినెస్ చేస్తాడని.. ఒకరోజు ఆదాయం లక్షకు పైనే ఉంటుందన్నారు. ఎఫ్టీఎల్‌లో ప్రజలు నివాసం ఉండే సముదాయాల జోలికి వెళ్లడం లేదన్నారు. కూల్చివేతలకు సంబంధించి సంబంధిత ఇంటి యజమానులకు సమాచారం ఇస్తున్నామన్నారు. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడం వెనుక వేరే కారణం ఉందన్నారు. హైడ్రా అంటే ఒక భరోసా? హైడ్రాను భూచి, రాక్షసిగా చూపించొద్దని రంగనాథ్ సూచించారు. దేశంలో ఎక్కడా హైడ్రా లాంటి వ్యవస్థ లేదన్నారు. హైడ్రా అంటే బాధ్యత, భరోసా అని పేర్కొన్నారు. పర్మిషన్ ఉందని చెబుతోంది తప్పు.. ఒకవేళ పర్మిషన్ చూపినా అవన్నీ తప్పు.. వాటి సమయం ముగిసి ఎంతో కాలం అవుతుందన్నారు.

# పేదలకు న్యాయం దక్కేలా చూడండి

(మొదటి పేజీ తరువాయి)

మహాత్మా గాంధీ, డా. బి.ఆర్ అంబేద్కర్ లనుప్రస్తావిస్తూ, కరుణ వృత్తి పర నైపుణ్యాల సమ్మేళనం ఆ మహా మానవులు అందించిన సూత్రమని అన్నారు. సున్నితత్వం న్యాయబద్ధతఅనే రెండు గుణాల కలయికగా ఆ మహా నాయకులు ఉండినారు అని ఆమె కొనియాడారు. విజయవంతమైన వృత్తి జీవితాన్ని పొందాలనుకునే న్యాయ నిపుణుల కోసం ఆ విలువలను పాటించాలి అని ఆమె చెప్పారు . మన రాజ్యాంగ విలువలో కీలకమైన సామాజిక న్యాయం అనే భావనను లోతుగా అర్థం చేసుకోవాలని పట్టభద్రులకు ఆమె సూచించారు. నిజాయితీ, ధైర్యం విలువలకు కట్టుబడి సానుకూల సామాజిక మార్పులకు సారథులు గా నూతన స్నాతకులుఉండాలని ఆమె కోరారు. బంగారు పతకాల విజేతలలో బాలిక విద్యార్థులు పతకాలు బాలురు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అధ్యక్షుడు ముర్ము తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో అనేక ఉన్నత విద్యాసంస్థల్లో బాలికా విద్యార్థులు మంచి ప్రతిభను చూపుతున్నారు అనిఆమె అన్నారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ కుమార్తెలు తమ ఉన్నత ప్రదర్శనతో మనల్ని గర్వపడేలా చేస్తున్నారని ఆమె అన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన అమ్మాయిలు ఇతర మహిళలు, తక్కువ ప్రాధాన్యత కలిగిన బాలికలకు సహాయం, సాధికారత కల్పించాలని ఆమె ఉద్బోధించారు. నల్సార్ విశ్వవిద్యాలయం మహిళా న్యాయవాదులు,న్యాయ విద్యార్థులతో కూడిన దేశవ్యాప్త నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ నెట్‌వర్క్ మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడానికి, అలాంటి అఘాయిత్యాల కేసులను ఎదుర్కోవడానికి సంఘటిత ప్రయత్నాలు చేయడానికి ఎంతో పని చేయగలదు అన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు. నల్సార్ గ్రాడ్యుయేట్‌లు సామాజిక న్యాయం అభివృద్ధికి సమర్థవంతమైన సాధనంగా ఉండాలని ,మన జాతీయ లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు విలువైన సహకారం అందించాలని కోరుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు. నల్సార్ యూనివర్శిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొ.కృష్ణదేవరావు తన సంక్షిప్త స్వాగత ప్రసంగంలో వికలగుల హక్కుల చట్టాలు , బాలల హక్కులు, ఖైదీల హక్కులు సంస్కరణల రంగాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో నల్సార్స్ సాధించిన విజయాలను గురించి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయానికి ఆర్థిక సహాయం అందించినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్విభాగ అధ్యయనాలు చేయడం ఆధునిక విద్యారంగంలో చాలా ప్రధానం అని, నల్సార్ బోధనా అభ్యసన పరిశోధన కార్యక్రమాన్ని విస్తరించడానికి, యూనివర్శిటీ విద్య విభాగాలను వైవిధ్యపరచడానికి ఉదారంగా సహాయం అందించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా 57 బాగారు పతకాలను రాష్ట్రపతి బహూకరించారు. బీ ఏ ఎల్ ఎల్బిఈ కి చెందిన భవ్య జోహారి డి పది బంగారు పతకాలతో బంగారు పతకాల పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, అదే తరగతికి చెందిన కుమారి అమిషి ఏడు పతకాలతో రెండవ స్థానంలో నిలిచారు. నల్సార్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ జస్టిస్ అలోక్ ఆరాధే, గౌరవ అతిథి, గౌరవనీయులైన జస్టిస్ పి.ఎస్. నరసింహ, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి పట్టభద్రులైన విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మొత్తం 582 డిగ్రీలను ప్రదానం చేశారు. వాటిలో ఎనిమిది పీహెచ్‌డీలు, లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో వరుసగా 68 మరియు 48 మాస్టర్స్ డిగ్రీలు ఉన్నాయి, 115 మరియు 28బ్యాచిలర్స్ డిగ్రీ ఇన్ లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్లలో, ప్రదానం చేయబడ్డాయి.ఆనంద ఉత్సాహాలతో స్నాతకోత్సవం ముగిసింది.తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహులు పాల్గొన్నారు. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూని వర్సిటీ ఆఫ్ లా ఛాన్సలర్ అలోక్ ఆరాధే ఈ స్నాతకోత్సవానికి అధ్యక్షత వహించారు. స్నాతకోత్సవ ఊరేగింపునకు ప్రొఫెసర్. ఎన్.వాసంతి రిజిస్ట్రార్ నల్సార్ విశ్వవిద్యాలయం నేతృత్వం వహించారు.అంతకు ముందు బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి.. గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సీఎస్ శాంతి కుమారి, డీజీపీ జితేందర్ స్వాగతం పలికారు. రాష్ట్రపతి రాకతో నగరంలో పలుచోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

# యాదాద్రి విమానగోపురానికి బంగారు తాపడం

**కమిటీని వేసి అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం**

**భద్రచలం ఆయన విస్తరణకు భూసేకరణకు నిర్ణయం**

యాదాద్రి,సెప్టెంబర్28(నమస్తే ఉదయం):

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సారథ్యంలో జరిగిన సమావేశాల్లో పలు నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి చొరవతో దేవాలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులు ప్రారంభించేం దుకు సీఎం రేవంత్‌రెడ్డి అనుమతి ఇచ్చారు. వెంటనే ఆ పనులను ప్రారంభించాలని మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బంగారు తాపడం పనుల బాధ్యతలను స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ పనులు స్వామి బ్రహ్మోత్సవాల నాటికి ముందే 2025 మార్చిలోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పనులను నిరంతరం పర్యవేక్షించేందుకు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఛైర్‌పర్సన్‌గా, దేవాదాయ శాఖ డైరెక్టర్ కన్వీనర్‌గా ప్రభుత్వ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్ సలహాదారు, వైటీడీఏ ఉపాధ్యక్షుడు జి.కిషన్‌రావు,యాదగిరిగుట్ట దేవస్థాన కార్యనిర్వహణాధి కారి, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ బంగారు తాపడం పనులను పర్యవేక్షిస్తూ సూచనలు, సలహాలివ్వనున్నారు.

ఈ మేరకు బంగారు తాపడం పనులు, ఈ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు సంబంధించి రెండు వేర్వేరు ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శ్రీసీతారామ చంద్రస్వామి దేవాలయ అభివృద్ధి, విస్తరణ పనుల నిమిత్తం భూసేకరణకు అనుమతులను మంజూరు చేస్తూ మరో జీవో జారీ చేసింది.



# నాపై దాడికి జూపల్లి కారణం.. ఆయనను వెంటనే అరెస్టు చేయాలి

**- ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ**

**శంషాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం):** గత మంగళవారం తనపై జరిగిన దాడికి ప్రముఖ పారిశ్రామికవేత్త జూపల్లి జగపతిరావు కారణమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు చిలకమర్రి నరసింహ శనివారం శంషాబాద్ డిసిపి రాజేష్ ని కలిసి ఫిర్యాదు చేశారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకొని తనపై కక్ష కట్టిన ఆయన పథకం ప్రకారం తనపై దాడి చేయించారని ఆరోపించారు. జగపతిరావు అండతో ఆయన ప్రోద్బలంతోనే తనపై దాడి జరిగిందని తనను హతమార్చడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. మంగళవారం జరిగిన దాడిలో తన కారు పూర్తిగా ధ్వజమైందని అయినప్పటికీ తాను కారులో నుండి కిందికి దిగకపోవడం వల్లనే ప్రాణాలతో ఉండగలిగానని పేర్కొన్నారు. జూపల్లి జగపతిరావు తో తన ప్రాణానికి హాని ఉన్నదని వెంటనే ఆయనను అరెస్టు చేసి శిక్షించాలని డిసిపిని కోరారు.

# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారం కోసం కృషి చేసుకుందాం

**- తెలంగాణ రాష్ట్ర ఎస్టిఎఫ్ అధ్యక్షులు యు.పోచయ్య మొయినాబాద్ మండల నూతన కమిటి ఏకగ్రీవంగా ఎన్నిక.**

**మొయినాబాద్ సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం):** ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు కలిసికట్టుగా పని చేసుకుందామని తెలంగాణ రాష్ట్ర ఎస్టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు యూ. పోచయ్య పేర్కొన్నారు. శనివారం మొయినాబాద్ మండలం హిమాయత్నగర్ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఎస్టిఎఫ్ మండల నూతన కమిటి ఎన్నుకునేందుకు ఉపాధ్యాయుల సమావేశాన్ని




నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్య అతిథిగా యూ. పోచయ్య పాల్గొని ఆయన మాట్లాడుతూ సంఘాలు కేవలం సమస్యల కోసమే పని చేసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులందరూ కలిసి మెలిసిగా ప్రభుత్వం సూచించినమేరకు పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పేర్కొన్నరు. పాఠశాలల అభివృద్ధి, విద్యార్థులను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. సంఘాల ఏర్పాటుతో ఉపాధ్యాయులకు ఉన్న సమస్యలను పరిష్కరించుకోగలుగుతామని సూచించారు. ఐక్యమత్యంగా కలిసిమెలిసి ఉండాలని సూచించారు.

మొయినాబాద్ నూతన కమిటి అధ్యక్షులుగా సుధాకర్, గౌరవ అధ్యక్షులుగా బి.రమేష్, ప్రధాన కార్యదర్శిగా సి.వెంకటస్వామి, ఉపాధ్యక్షులుగా దిలీప్సింగ్, మహిళా అధ్యక్షురాలిగా సుజిత, మహిళా ఉపాధ్యక్షురాలుగా విజయలక్ష్మి, కోశాధికారిగా వి.సంతోష్, అదనపు ప్రధాన కార్యదర్శిగా పరమేశ్వర్, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వి.జనార్ధన్చారి, గోపాల్, లక్ష్మీనారాయణ, బాలరాజు, రాంచంద్రయ్య, జి.రాంచందర్, మహేందర్, విఠల్, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు



**కొత్తకోట, సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం):** ఆర్టీసీ బస్సు ఢీకొని ఒక వ్యక్తి గాయల పాలైన సంఘటన కొత్త కోట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మంజునాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... కొత్తకోట మండలం పాలెం గ్రామానికి చెందిన మూలింటి పెద్ద నాగన్నను వనపర్తి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టిఎస్ 32 టి 4982 )ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయన్నారు. ప్రథమ చికిత్స అనంతరం మహబూబ్ నగర్ ఎస్వీఎస్ ఆసుపత్రికి తరలించినట్లు భాదితుని కుమారుడు మూలింటి మహబూబ్ తెలిపారు.బస్సుతో పాటు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నామని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# శ్రీ కురుమూర్తి వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణలో మంచినీటి కోసం 34 లక్షలు మంజూరు

**- ఎమ్మెల్యే జిఎంఆర్**

**దేవరకద్ర, సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం):** దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండలంలోని ప్రముఖ శ్రీ.శ్రీ.శ్రీ. కురుమూర్తి స్వామి దేవస్థానం వద్ద శాశ్వత మంచినీటి వసతి కల్పించడానికి 34 లక్షల రూపాయలు మంజూరయ్యాయని స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ తెలిపారు. కార్తీక మాసంలో జరగబోవు జాతర, బ్రహ్మోత్సవాలలో శాశ్వత మంచినీటి పరిష్కారం కోసం దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి మధుసూదన్ రెడ్డి చొరవ తీసుకొని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిరబోయితో చర్చించి జిల్లా కలెక్టర్ నిధుల నుండి 34 లక్షలు మంజూరు చేయించారు. ఈ ప్రాంత ప్రజలు పేదల దేవుడిగా కొలిచే కురుమూర్తి వెంకటేశ్వర స్వామి భక్తుల కోసం మంచినీటి వసతి కల్పించడానికి ప్రత్యేక చొరవ తీసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్ కలెక్టర్ విజయేందిరబోయిలకు స్వామి భక్తులు ధన్యవాదాలు తెలిపారు.



# చిలుకూరులో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

**-నేటి యువత భగత్ సింగ్ స్ఫూర్తితో విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలి : జిల్లా సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి**




**మొయినాబాద్ సెప్టెంబర్ 28,(నమస్తే ఉదయం):** భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా చిలుకూరు భారతీయ జనతా పార్టీ కార్యాలయం భగత్ సింగ్ చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు స్వాతంత్ర సంగ్రామంలో చిన్న వయసులోని స్వాతంత్రం కోసం భగత్ సింగ్ ప్రాణాలు అర్పించాడని ఆయన చేసిన త్యాగం మరువలేనిదని యువత ప్రజలు భగత్ సింగ్ బాటలో పయనించాలని భారతదేశ అభివృద్ధికి పాటుపడాలని ప్రపంచంలోనే ఎక్కువ యువకులు కలిగిన దేశం భారతదేశం అలాంటి దేశంలో నేటి భారతదేశ యువకులు చెడు వ్యసనాలకు విష సంస్కృతిక అలవాటులో పడి దేశభక్తి కుటుంబ గౌరవం బాధ్యత అనేది పూర్తిగా మర్చిపోయారన్నారు.

జిల్లా సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు భారత దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలను గొప్ప దేశభక్తుడు నవ యువకుడు భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా చిలుకూరు భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ వారు మాట్లాడారు. నేటి యువకులు కులం మతం గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడి దేశభక్తి కుటుంబ బాధ్యతలు బరువు బాధ్యతలు అనేది పూర్తిగా మర్చిపోయి చెడు అలవాట్లకు బానిసై జీవితాలని నాశనం చేసుకుంటున్నారు. వారి జీవితాలను కుటుంబాలను కూడ నాశనం చేస్తూ మహిళలపై అత్యాచారాలకు జరుగుతున్నాయి. కాబట్టి ఇలాంటి చెడు వ్యసనాలకు కాకుండ ఆనాడు దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ఆశయ స్ఫూర్తితో నేటి యువకులు ప్రతి ఒక్కరు పోరాడాలని యువకులకు ఆయన పిలుపునిచ్చారు చిలుకూరు గ్రామ ఆవరణలో భగత్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ జయంతి కార్యక్రమంలో బిజెపి నాయకుడు మాజీ ఎంపీటీసీ సహదేవ గౌడ్, వడ్ల కృష్ణ చారి, మండల కురుమ సంఘం అధ్యక్షులు దర్గా నరేందర్, జొన్నాడ యాదయ్య ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్ ముదిరాజ్, భారతీయ జనతా పార్టీ విలేజ్ అధ్యక్షులు గౌర యాదగిరి, శక్తి కేంద్రాల ఇన్చార్జ్ బండారి విక్రం రెడ్డి ,సోషల్ మీడియా కన్వీనర్ సంగేరి మల్లేష్ , బూత్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, ద్యాప రాజు, కొయ్యాడ శ్రీనాథ్, అర్జున్ గౌడ్, మహేష్ చారి, గోకరి శ్రీకాంత్, వెంకటేష్ గౌడ్, అభిలాష్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# శ్రీశ్రీశ్రీ ఎర్రగట్టు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం

**వచ్చే నెల 9 నుండి మహోత్సవ కార్యక్రమాలు ప్రారంభం**



**కొత్తకోట, సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం):** మదనాపురం మండలం అజ్జకొల్లు శ్రీశ్రీశ్రీ ఎర్రగట్టు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. మదనాపురం బ్రహ్మశ్రీ గోపాలకృష్ణ గురుస్వామి, పవన్ కుమార్ శర్మ వేద పండితులచే మహోత్సవము నిర్వహించనున్నారు.

స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం, శరదృతువు శుక్ల పక్షం షష్టీ , సప్తమి అక్టోబర్ 9వ తేది (బుధవారం) రోజున ఉదయం గం. 8-36 ని.లకు మూల నక్షత్రయుక్త తులా లగ్న శుభపుష్కరాంశమున శ్రీశ్రీశ్రీ ఎర్రగట్టు మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతుందన్నారు.

వచ్చేనెల (అక్టోబర్) ఏడవ తేదీ సోమవారం ఉదయం 9-00 గం.లకు నుండి గణపతి పూజ, పుణ్యాహవాచనం, గోపూజ, యాగశాల ప్రవేశము, పంచగవ్యమేలనము , ప్రాసన, ధ్వజరోహణము నవగ్రహా, సర్వతోబద్ర మండల, యోగిని, వాస్తు, క్షేత్రపాలక మండప ఆరాధనలు, అంకురారోపన, మహానీరాజనము, మంత్ర పుష్పము, తీర్థప్రసాద వితరణ. సాయంత్రం 6-00 గం౹౹లకు మృత్సంగ్రహణం, సర్వదేవతామండప ఆరాధన, అగ్ని ప్రతిష్టాపన, జలధివాసము మహానీరాజనము, మంత్రపుష్పము తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు.

8వ తేదీ మంగళవారం ఉదయం 8-00 గం.లకు వేద పారాయణం, సర్వదేవతామండప ఆరాధన, గణపతి హెూమము, లక్ష్మీగణపతి హెూమము, రుద్ర హెూమము, పంచశూక్త హెూమములు, చండి హెూమము, వాస్తు హెూమములు నిర్వహించబడన్నారు. అనంతరం మహానీరాజనం, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వితరణ, సాయంకాలం విగ్రహా గ్రామోత్సవము, ప్రవచన కార్యక్రమం అనంతరం ధాన్యాధివాసం, శయ్యాదివాసము, పుష్పాదివాసము, ఫలాధివాసము, మహానీరాజనము, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద వితరణ ఉంటుందన్నారు. 9వ తేదీ ఉదయం 6-00 గం౹౹లకు మండప ఆరాధన, ప్రతిష్టాంగ హెూమం, గర్తపూజ, సుమూర్తానికి 8-26 ని.లకు యంత్ర ప్రతిష్ట, విగ్రహా ప్రతిష్ట, క్షక్ష్య జ్వాల, నేత్రోన్మేలనము, గోదర్శనము, ప్రాణప్రతిష్ట అనంతరం 108 కలశాలతో అమ్మ వారికి ప్రత్యేక సుగంధ ద్రవ్యాలతో భక్తుల చేతుల మీదుగా అభిషేకం నిర్వహించబడును. అనంతరం పూర్ణాహుతి , బ్రహ్మణ ఆశీర్వచనములు, బ్రహ్మణులకు సన్మానం కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఎనిమిదవ తేదీ (మంగళవారం) సమస్త భక్త జనులందరు బాగుండాలని ఆయువు, ఆరోగ్యం, ఐశ్వర్యంలు, గ్రహదోషములు, గృహదోషములు, సంతానం , సౌభాగ్యం కోరువారు, మహాకాళీ, మహాలక్ష్మి, మహాసరస్వతీ, శౌరోబిని, ఎర్రగట్టు మైసమ్మ సన్నిధిలో ప్రత్యేకంగా చండి హెూమం 36 జంటలతో నిర్వహించలని సంకల్పం చేశాము. ఈ హెూమానికి కూర్చునే దంపతులు 3,516/- రూలు చెల్లించి ఈ యొక్క హెూమంలో పాల్గొనాలి అని అదే విధంగా 108 కళశాలతో ప్రతిష్ట అనంతరం అమ్మవారికి భక్తుల చేతుల మీదుగా మొట్టమొదటి అభిషేకం చేయించాలని కోరుతూ... ఒక్క కళశానికి 1,116/- రూ?లు సమర్పించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు.

# లోక్ అదాలత్‌ల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం):** జాతీయ లోక్ అదాలత్ ల సేవలను సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను చట్టబద్ధంగా, శాంతియుతంగా సత్వరం పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా న్యాయమూర్తి కె. కుశ ప్రజలకు సూచించారు.

శనివారం గద్వాల కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి జిల్లా న్యాయమూర్తి కె. కుశ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ను ఒక పండుగలా భావించాలనీ, అందరూ తమ పెండింగ్ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలిపారు. లోక్ అదాలత్ వేగంగా, తక్కువ ఖర్చుతో, రెండు పక్షాల మధ్య అంగీకారంతో వివాదాలను పరిష్కరించేందుకు ఉత్తమ వేదికని తెలిపారు. ఇరవై ఏళ్ళ తరబడి కోర్టులో కొనసాగే వివాదాలను రాజీ ద్వారా తక్షణమే పరిష్కరించుకోవచ్చని వివరించారు. కోర్టు వ్యవస్థపై పెండింగ్ కేసుల భారం తగ్గించడంలో జాతీయ లోక్ అదాలత్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రధానంగా వ్యవసాయ భూముల కొనుగోలులో వచ్చే వివాదాలు గురించి వివరిస్తూ, భూమి కొనుగోలు చేసే ముందు



సయోధ్య పత్రాలను అందజేస్తున్న న్యాయమూర్తి



సర్వే చేయించడం, అలాగే రిజిస్ట్రేషన్ పూర్తి చేయించడం చాలా ముఖ్యమని తెలిపారు. భూమి కొనుగోలు విషయంలో అవగాహన లేకపోవడం వలన చాలా మంది వివాదాల్లో తలెత్తుతున్నాయని అందువల్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. “చట్టాలపై అవగాహన లేకపోవడం మినహాయింపు కాదని” అన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా ప్రజలకు వివిధ సేవలు అందిస్తున్నామని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ కు నివేదన పంపి, అవసరమైన సహాయం అందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. జిల్లా కోర్టు పరిధిలో ఏర్పాటు చేసిన ఈ-సేవా కేంద్రంలో ప్రజలు ఫోన్ ద్వారా వారి కేసు స్థితిని తెలుసుకోవచ్చని, కోర్టుకు ప్రతిసారి వచ్చే అవసరం లేదని వివరించారు. కోర్టు సమాచారాన్ని సులభంగా ప్రజలకు అందించే ఈ సదుపాయం ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటివరకు 5,200 కి పైగా కేసులు విజయవంతంగా పరిష్కరించడం జరిగిందని, ఈ విజయానికి పోలీసు, బార్ అసోసియేషన్, బ్యాంకు ప్రతినిధులు ఎంతో సహకరించారని తెలిపారు. లోక్ అదాలత్ వేదిక ద్వారా ప్రజలు తమ వివాదాలను చట్టపరంగా, శాంతియుతంగా పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

అనంతరం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో వివాహ సమస్యలు, డబ్బు వివాదాలు, రాజీ ద్వారా పరిష్కారమైన కేసుల వారికి ప్రత్యేక అవార్డులు అందజేశారు. రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబానికి రూ. 8,85,000 రూపాయల పరిహారం అంద చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సినీయర్ సివిల్ జడ్జి గంట కవితాదేవి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పూజిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జీ డి. ఉదయ్ నాయక్, బార్ అసోసియేషన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రఘు రామ్ రెడ్డి, సెక్రటరీ షాఫీహుల్లా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వినోదా చారి, సి.ఐ నాగేశ్వర్ రెడ్డి, న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




జాతీయ లోక్ అదాలత్‌లో పాల్గొన్న న్యాయమూర్తులు

## కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్‌లను వినియోగించుకోవాలి

### న్యాయమూర్తి నీలిమ

### లోక్ అదాలత్‌లో 2,798 కేసుల పరిష్కారం

**రాజేంద్రనగర్, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, 11వ అదనపు న్యాయమూర్తి నీలిమ అన్నారు. ఇందులో భాగంగా మొత్తం 2, 798 కేసులను పరిష్కరించారు, రాజీపడిన కేసులు 257, అడ్మిషన్ కేసులు 326, డ్రంకన్ డ్రైవ్ కేసులు 1, 904, ఇ-పెట్టి కేసులు 74, విద్యుత్ చౌర్యం కేసులు 117, బ్యాంకు కేసులు 5 తో పాటు మరో 115 కేసులు పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో 12వ అదనపు న్యాయమూర్తి రాజ్ కిరణ్, 13 అదనపు న్యాయమూర్తి అంకిత్ సర్వ, శిక్షణ న్యాయమూర్తులు స్వరిక, నాగ లక్ష్మీ, ఏపీపీ లు ప్రవీణ్ నాయక్, సంగీత, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, లోక్అదాలత్ సభ్యులు సుదర్శన్, సుధాకర్ రెడ్డి, సుజాత, వరప్రసాద్, శ్రీనివాసులు, కోర్టు సిబ్బంది రవీందర్, వెంకటరంగారెడ్డి, నరేష్ గౌడ్, సంబంధిత ఠాణాల స్టేషన్ హౌస్ ఆఫీసర్ లు, సిబ్బంది మరియు బార్ అసోసియేషన్ సభ్యులు, ఇతరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఆరోగ్యానికి కొండంత భరోసా సీఎంఆర్ఎఫ్

### - ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర, సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం):** పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా భరోసా కల్పిస్తుందని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం భూత్పూర్ మండలం హుస్నాపూ గ్రామానికి చెందిన ఏ రాజేశ్వర్ రెడ్డికి సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 4 లక్షల 30 వేల చెక్కును ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ...



వైద్యం కోసం ఎల్ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ఈ పథకం వరం లాంటిదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్‌తో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## నిషేధిత మత్తు పదార్థాల నివారణకై ప్రజా అవగాహన కొరకు

## ఒక రోజు నిరాహార దీక్ష

### మత్తు పదార్థాలను బహిష్కరిద్దాం- సమాజ హితానికి పాటుపడదాం

**గద్వాల, సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం):**
జిల్లాను నిషేధిత మత్తు పదార్థాల భారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జిల్లాలో అక్రమంగా గంజాయి వాడుతున్నారన్న వార్తల నేపథ్యంలో మరియు నిషేధిత ఆల్ప్రాజొలం, డైజోఫాం, మరియు సి.హెచ్ లాంటి వాడకం పెరుగుతున్న నేపథ్యంలో యువత వీటికి బానిసలయితే కుటుంబాలు విచ్చిన్నం కావడమే గాక సమాజ అభివృద్ధికి ఆటంకం కలిగించే అవకాశం ఉందన్నారు.

మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దనే ఉద్దేశంతో వాటి వాడకం వల్ల కలిగే నష్టాలను ప్రజా అవగాహన కోసం ఈనెల 30న జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సర్కిల్ నందు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ఒక రోజు




సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సంగీత

నిరాహార దీక్ష చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

ఈ నిరాహార దీక్షకు ఆయా పార్టీలు, ప్రజా,కుల సామాజిక సంఘాలు,మేధావులు విద్యార్థి సంఘాలు,మీడియా మిత్రులు హాజరై సంఘీభావం తెలపాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ బుచ్చిబాబు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు లవన్న,విష్ణు, వెంకటేశ్ ,మౌలా,పరుష, తదితరులు ఉన్నారు.




హరిత విప్లవ ప్రధాత డాక్టర్ స్వామినాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

# ప్రతి మెతుకుపై స్వామినాథన్ పేరు

### ఘనంగా స్వామినాథన్‌కు నివాళి : కాంగ్రెస్ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి

**కొత్తకోట, సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం):**
ప్రతి మెతుకుపై ప్రొఫెసర్ స్వామినాథన్ పేరు నిలిచిపోతుందని కాంగ్రెస్ వనపర్తి జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం

భారత హరిత విప్లవ పితామహుడిగా పేరుందిన వ్యవసాయ శాస్త్రవేత్త భారతరత్న అవార్డు గ్రహీత ఎం ఎస్ స్వామినాథన్ వర్ధంతి కిసాన్ సెల్ ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా కొత్తకోట మండలంలోని విల్లెంకొండ గ్రామంలో రైతులతో కలిసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... 1960లో భారతదేశం ఆహార ధాన్యాల కొరతకు దారితీసి కరువు అంచున ఉన్నప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తగా స్వామినాథన్ అధిక దిగుబడి గల విత్తనాలను అభివృద్ధి చేసి భారతదేశన్ని హరిత విప్లవంగా దారిలోకి తెచ్చి వివిధ వ్యవసాయ పరిశోధన ప్రయోగాలతో విత్తన అభివృద్ధి చేసి ప్రతి మెతుకుపై ఆయన పేరు కనిపించేలాగా నిలిచిందన్నారు. స్వామినాథన్ వ్యవసాయ శాస్త్ర రంగంలో చేసిన కృషికి అనేక అవార్డులు ప్రశంసలు పొందారన్నారు. భారత దేశంలో వ్యవసాయ రంగాన్ని బ్రతికిచ్చడానికి అనేక సమస్యలపై ఆయన పలు సూచనలు చేసి వ్యవసాయ వస్తువుల నాణ్యత, వ్యయ పోటీ తత్వాన్ని ప్రపంచవ్యాప్త పోటీగా మార్చడానికి, అంతర్జాతీయ ధరలు గణనీయంగా పడిపోయినప్పుడు రైతులను దిగుమతుల నుండి రక్షించడం, వ్యవసాయ పర్యావరణ పునాదులను సమర్థవంతంగా పరిరక్షించడానికి ఆయన వ్యవసాయం కోసం నిరంతరం కృషి చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ వాసు దేవా రెడ్డి, వైస్ చైర్మన్ వెంకటయ్య, మాజీ సి డి సి చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, గొల్ల బాబన్న, విండో డైరెక్టర్ గిన్నె శ్రీనివాస్ రెడ్డి, నీలవర్ధన్ రెడ్డి, విష్ణు, శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, రాఘవేందర్, మాజీ సర్పంచులు సాయి రెడ్డి, గోపాల్ నాయక్, రామచంద్రయ్య, రాఘవేందర్ గౌడ్, రవీందర్ రెడ్డి, గోపాల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




# దమ్ముంటే చెరువులో కట్టిన ఓవైసీ కాలేజీని కూల్చాలి

### కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు

### హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదు

**బండ్లగూడ, సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం):**
హైడ్రా కూల్చివేతలకు బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ సీఎం రేవంత్రెడ్డికి దమ్ముంటే చెరువులో కట్టిన ఓవైసీ కాలేజీని ముందు కూల్చాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులపైనే కక్ష సాధి స్తోందని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్న సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో గోకరి అర్జున్ గౌడ్ తన తండ్రి జ్ఞాపకార్థం కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించిన 10తరగతి గదులను కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్లాట్లు అమ్మిన రియల్ ఎస్టేట్ వ్యాపారులు బాగానే ఉన్నారు కానీ అక్కడ ఇల్లు కట్టుకున్న పేదవారు మాత్రం కూల్చివేతలతో రోడ్డున పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తిరుపతి లడ్డూలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలన్నారు.

ఎనిమిది నెలల్లో జరిగిన విధ్వంసం పై స్వయంగా పాట పాడి కేంద్రమంత్రి బండి సంజయ్ వివరించారు. ఇప్పటివరకు జరిగిన కూల్చివేతలన్నీ హిందువులవేనని, ముస్లిం లకు సంబంధించిన ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కొరివితో కాంగ్రెస్ తల గోక్కుతుందన్నారు.

**హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదన్నారు.**

మీ నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారన్నారు.రేపు మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు.

గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్‌లో పడుకున్నారు. జీతాలు ఇవ్వడానికి, ఋణమాఫీ, ఆరు గ్యారెంటిలకు డబ్బులు లేవు అని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల తీవ్ర విమర్శలు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరిమి కొట్టడం ఖాయమన్నారు.

బిఆర్ ఎస్,కాంగ్రెస్ లకు ఒకటే గతి పడుతుందన్నారు.

తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి లింగం సుధాకర్ రెడ్డి, పాఠశాల అధ్యక్షుడు గోకరి అర్జున్ గౌడ్, కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్ తోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు ఆహ్వానం పలుకుతున్న జనచైతన్య ఫేజ్ -2 కాలనీ వాసులు

## ప్రజలకు మౌలిక వసతులు కనిపించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### జన చైతన్య కాలనీలో బీటీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్28(నమస్తే ఉదయం):** జన చైతన్య ఫేజ్ -2లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడం జరిగిందని రాజేందర్ నగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు పి అర్చన జయప్రకాష్ అన్నారు. జన చైతన్య కాలనీ ఫేజ్ - 2లో రూ. 18 లక్షల తో చేపట్టిన బీటీ రోడ్డు పనులను శనివారం వారు ప్రాధమించారు.

ఈ సందర్భంగా కాలనీవాసులు ప్రజాప్రతినిధులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు సయ్యద్ హిదాయతుల్లా షఫీ, సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక, సైన్స్ మేళాలకు ప్రాధాన్యతనివ్వాలి:జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు

**గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం):**
విద్యతో పాటు సైన్స్ మేళా,సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు.

శనివారం గద్వాల్ మహారాణి ఆదిలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఏర్పాటు చేసిన జిల్లా యువజన ఉత్సవాల కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైన్స్ మేళా ద్వారా సైన్స్‌లో ఉన్న పరిజ్ఞానాన్ని ప్రదర్శించడం, వివిధ సాంకేతిక ఆవిష్కరణలను పరిచయం చేయడం, యువతను పరిశోధన, ఆవిష్కరణల వైపు ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. యువ జనోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులకు అభినందనలు తెలిపారు. రాబోయే తరానికి కూడా స్ఫూర్తి దాయకంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా జానపదాలు నృత్యాలు, జనాపద గేయాలు , కథా రచన , కవిత్వం, సైన్స్ డ్రామా హస్తకళ , వస్త్రకళ పోటీలను నిర్వహించి ఆ పోటీలలో ప్రథమ స్థానం




విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేస్తున్న అదనపు కలెక్టర్ నరసింహా రావు

పొందిన వాళ్లకు సర్టిఫికెట్ , బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షేక్ కలందర్ భాష, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి హృదయ రాజ్, క్రీడా అధికారి ఆనంద్, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733